క్లుప్తంగా

వడగళ్ల బాధితులను ఆదుకుంటాం

తహసీల్దార్ సుచరిత

యాచారం: మంతన్‌గౌరెల్లి గ్రామంలో వడగళ్ల వర్షం కురిసి ఇళ్లు ధ్వంసమైన బాధితులను ఆదుకుంటామని తహసీల్దార్ సుచరిత అన్నారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వడగళ్లు కురిసి మంతన్‌గౌరెల్లి గ్రామంలో 448 ఇళ్లు, కేసీతండాలో 119 ఇళ్లు పాడైనట్లు గుర్తించామన్నారు. గాయాలపాలైన పశువులు, మేకలు, గొర్రెలపై నివేదిక తయారు చేస్తున్నామన్నారు. ఇప్పటికే మంతన్‌గౌరెల్లి గ్రామంలో బాధిత కుటుంబాలకు పది కిలోల చొప్పున బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని తెలిపారు. దెబ్బతిన్న ఇళ్లకు పరిహారం ఇచ్చే విషయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకుంటారని వివరించారు. వరి, కూరగాయల పంటల నష్టంపై నివేదిక సిద్ధం చేస్తున్నామన్నారు.

మాజీ మంత్రికి శుభాకాంక్షల వెల్లువ



దేవేందర్‌గౌడ్‌కు కేక్ తినిపిస్తున్న నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్: మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడు తూళ్ల దేవేందర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా శనివారం గీత పనివారముల సంఘం రాష్ట్ర కార్యదర్శి బబ్బూరు దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన్ను ఘనంగా సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి భూక్కైలాస్‌గౌడ్, యాదగిరిరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

విశ్వాసం కోల్పోయిన ఉపాధ్యాయ సంఘాలు

తపస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావ్

ఆమనగల్లు: ఉపాధ్యాయ సంఘాలు పూర్తిగా విశ్వాసం కోల్పోయాయని తపస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావ్ ఆరోపించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయం సాధించిన ఏవీఎన్‌రెడ్డిపై విమర్శలు చేయడం తగదన్నారు. ఆమనగల్లులో శనివారం కాశీరావ్ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డిపై కొన్ని ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని చెప్పారు. ఉపాధ్యాయులు డబ్బులు తీసుకుని ఓట్లు వేశారని ఉపాధ్యాయ లోకాన్ని కించపరుస్తూ కొన్ని సంఘాలు ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకుని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై పోరాడాలని ఉపాధ్యాయ సంఘాలను ఆయన కోరారు.

ఘనంగా పూజలు

కడ్తాల్: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రం పాల్గుణ మాసం చివరి ఏకాదశిని పురస్కరించుకుని శనివారం భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో ఉన్న హనుమంతుడికి అభిషేకం, ప్రత్యేక అర్చన, తమలపత్ర పుష్పాలతో సింధూరధారణ నిర్వహించారు. భక్తులు ఆలయాన్ని దర్శించుకుని పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటేశ్వర శర్మ, శ్రీధర్‌పంతులు గ్రామ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్, అశోక్ తదితరులు ఉన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతం



సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పార్వతి

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధి ఉదయనగర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు సీమంతం చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మి, జె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

మంచాల: మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగులకు ఉచిత ఆర్టీసీ బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని 120 మంది దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్, వీఆర్‌వన్ ఫౌండేషన్ సభ్యులు, ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీనివాస్, మంచాల కో ఆప్షన్ సభ్యుడు బాలరాజ్, ఆరుట్ల జెడ్పీహెచ్‌ఎస్ ఎస్‌ఎంసీ చైర్మన్ నూకం రాజు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, హైదరాబాద్–2 డిపో మేనేజర్ మూర్తి, అసిస్టెంట్ మేనేజర్ ఉషశ్రీ, స్థానికులు ఎల్లేశ్, ప్రకాశ్, లక్ష్మారెడ్డి, భాస్కర్, పాపయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మొండి బకాయిలపై కొరడా

మొండి బకాయిల వసూలుకు పీఏసీఎస్ అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఆర్థిక సంవత్సరం ముగింపునకు మరో పదిరోజులు మాత్రమే గడువు ఉండడంతో ప్రత్యేక దృష్టి సారించారు. చట్టపరమైన చర్యలకు శ్రీకారం చుట్టారు. వారికి ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేశారు. నిర్ణీత గడువులోపు పన్ను బకాయిలు చెల్లించకుంటే ఆస్తుల జప్తునకు రంగం సిద్ధం చేశారు.

- ఆస్తుల జప్తునకు రంగం సిద్ధం
- ఇప్పటికే నోటీసుల జారీ



యాచారం పీఏసీఎస్ కార్యాలయం

యాచారం: యాచారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి(పీఏసీఎస్)సంఘంలో దీర్ఘకాలిక రుణాలు పొంది అప్పు వాయిదాలు చెల్లించని రైతుల ఆస్తుల జప్తునకు అధికారులు సిద్ధమవుతున్నారు. పీఏసీఎస్‌లో 2003 నుంచి 2,300 మంది రైతులు రూ.52కోట్ల దీర్ఘకాలిక రుణాలు పొందారు. ఈ రైతులు పౌల్ట్రీ ఫాం, డెయిరీ ఫాం, మేకలు, గొర్రెల పెంపకం కోసం ఖర్చు చేశారు. దీర్ఘకాలిక రుణాలు పొందే సమయంలో రైతుల తమ వ్యవసాయ భూమి రికార్డులను పీఏసీఎస్‌లో తనాఖా పెట్టారు. గడువులోపు అప్పు వాయిదాలు చెల్లించని పక్షంలో ఆస్తుల జప్తు చేసుకోవచ్చనే నింబంధనకు రైతుల అంగీకరించారు. ఈ మేరకు రైతులు ప్రతీ సంవత్సరం మార్చి 30లోపు అప్పు వాయిదాతో పాటు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఇలా రైతుల ఇష్టం మేరకే ఐదు నుంచి పదేళ్ల వరకు గడువు తీసుకుని దీర్ఘకాలిక రుణాలు పొందారు. ఈ రుణాలు పొందిన రైతుల్లో అధిక శాతం రెండు, మూడేళ్లుగా అప్పు వాయిదాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. రైతుల నిర్లక్ష్యంపై ఇప్పటికే డీసీసీబీ డీజీఎం ఉదయశ్రీ ఆధ్వర్యంలో పౌల్ట్రీఫాం, డెయిరీఫాంల వద్దకు, మేకల, గొర్రెల మందల వద్దకు వెళ్లి అప్పులు చెల్లించాలని ఒత్తిడి తెచ్చారు.

రుణాల వివరాలు

రైతుల సంఖ్య:	2,300
పొందిన దీర్ఘకాలిక రుణాలు	: రూ.52 కోట్లు
మార్చి 30లోగా వసూలు కావాల్సిన బకాయి	: రూ. 29కోట్లు
వసూలైనది	: రూ. 6కోట్లు
డిఫాల్టర్‌గా గుర్తించిన రైతుల సంఖ్య	: 200మంది

నోటీసులిచ్చినా ఫలితం శూన్యం

నింబంధనల ప్రకారం యాచారం పీఏసీఎస్‌లో 2023 మార్చి 30లోపు 2,300 మంది రైతుల నుంచి రూ.29 కోట్ల అప్పు వాయిదాలు వసూలవ్వాల్సి ఉంది. ఈ గడువు మరో 10 రోజులు మాత్రమే ఉండగా ఇప్పటి వరకు కేవలనం రూ.6 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. గతేడాది డిసెంబర్ నుంచి డీసీసీబీ ప్రత్యేక అధికారుల బృందం బకాయిల వసూలుకు రైతుల ఇళ్లు, వ్యవసాయ పొలాల చుట్టు చెప్పులరిగేలా తిరిగిన ఫలితం లేకపోయింది. బకాయిలు చెల్లించండి.. లేదంటే వడ్డీ పెరిగి తీసుకున్న అప్పు రెండింతలు అవుతుంది. మీ ఆస్తులు జప్తు చేయాల్సి వస్తుంది అని అధికారులు రైతుల్లో చైతన్యం, అవగాహన కల్పించిన ఫలితం లేకుండా పోయింది. తనాఖా సమయంలో రైతులు అంగీకరించిన ప్రకారం అధికారులు పలుమార్లు హెచ్చరిక నోటీసులు సైతం ఇచ్చారు.

ఆస్తుల జప్తునకు స్పెషల్ డ్రైవ్

యాచారం పీఏసీఎస్‌లో 200 మంది అత్యంత మొండి బకాయిదారులను(డిఫాల్టర్) అధికారులు గుర్తించారు. 200 మంది రైతుల నుంచి 2003 నుంచి దాదాపు రూ.5నుంచి రూ.10 కోట్ల మేర అప్పులు వసూలు కావాల్సి ఉంది. నింబంధనల ప్రకారం అప్పులు చెల్లించకపోవడం, పలుమార్లు నోటీసులు జారీ చేసిన స్పందన లేకపోవడంతో ఆస్తుల జప్తుకు అధికారులు రెడీ అవుతున్నారు. డీసీసీబీ జనరల్ మేనేజర్ రియాజ్ పర్యవేక్షణలో ఆస్తుల జప్తునకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మొదటగా మంతన్‌గౌరెల్లి గ్రామంలో 2003 నుంచి మొండి బకాయిదారుల కొంత మంది రైతుల ఇళ్ల తలుపులు, బైక్‌లను తీసుకొచ్చారు. తమ్మలోనిగూడ, యాచారం, చింతపట్ల, గునుగల్, గడ్డమల్లయ్యగూడ, నక్కర్తమేడిపల్లి, నందివనపర్తి, మాల్, గడ్డమల్లయ్యగూడ, చౌదర్‌పల్లి తదితర గ్రామాల్లో మొండిబకాయి దారుల ఆస్తులను జప్తు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

అధికారులకు లిస్టు ఇచ్చాం



యాచారం పీఏసీఎస్‌లో దీర్ఘకాలిక రుణాలు పొందిన రైతులు మార్చి 30లోపు అప్పు బకాయిలు చెల్లించాలని నోటీసులిచ్చాం. రైతుల్లో స్పందన లేదు. డీసీసీబీ డీజీఎం ఉదయశ్రీ సైతం పలుమార్లు రైతుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. అయినప్పటికీ మార్పు లేకపోవడంతో డిఫాల్టర్ల లిస్టును డీసీసీబీకి పంపించాం. ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో డిఫాల్టర్ల ఆస్తుల జప్తునకు సిద్ధమయ్యారు.

– నాగరాజు, సీఈఓ, పీఏసీఎస్ యాచారం

మత సామరస్యానికి ప్రాధాన్యత



ప్రేయర్ డే వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు

ఆమనగల్లు: మత సామరస్యం కోసం సీఎం కేసీఆర్ అన్ని పండగలకు సమప్రాధాన్యత ఇస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలో పాస్టర్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఏప్రిల్ 12న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించే నేషనల్ ప్రేయర్ డే వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రైస్తవుల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యూఏసీ జేఏసీ చైర్మన్ రవికుమార్, పాస్టర్లు సత్యానందం, ప్రకాశ్, శ్రీశైలం, లక్ష్మణ్‌నాయక్, రాజేశ్, పౌలు, ఆనంద్, సృజన్‌కుమార్, స్థానిక నాయకులు కొమ్ము ప్రసాద్, పురుషోత్తం, కిరణ్, భాస్కర్, అల్లాజీ, శివ, యాదయ్య, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులు ప్రారంభం

ఆమనగల్లు: మండల పరిధిలోని కొత్తకుంట తండా గ్రామ పంచాయతీలో శనివారం ఈజీఎస్ పనులను సర్పంచ్ శోభ ప్రారంభించారు. ఈజీఎస్ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందునాయక్, సురేశ్, లాల్య, హంగీ, లక్ష్మి, గ్రామ కార్యదర్శి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా హన్మంత్‌గుప్తా



హన్మంత్‌గుప్తాను సన్మానిస్తున్న నాయకులు

మంచాల: ఆర్యవైశ్య సంఘం మండల నూతన అధ్యక్షుడిగా చిత్తాపూర్ గ్రామానికి చెందిన చీకటిమల్ల హన్మంత్‌గుప్తాను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా పొలిటికల్ చైర్మన్ వనపర్తి భద్రీనాథ్ గుప్తా తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా హన్మంత్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా బిలకంటి బాలాజీగుప్తాను ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు శ్రీనివాస్, శ్రీరాం రమేశ్, మల్లేశ్, పాండు, హన్మంత్, మహేశ్, రాజు, శంకర్, పరమేశ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌కు నేతల పరామర్శ

ఆమనగల్లు: మండల పరిధిలోని కొత్తకుంట తండా ఉపసర్పంచ్ జాన్యానాయక్ తల్లి మిర్యాలి శనివారం ఉదయం మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు దోనాదుల కుమార్, స్థానిక నాయకులు నర్సిరెడ్డి, రాజు, లాలయ్య, సైదులు, వెంకటయ్య తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. బీజేపీ ఆధ్వర్యంలో ఒగ్గు ప్రభాకర్, పత్యానాయక్, మత్రునాయక్ తదితరులు పరామర్శించి బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు.

వైభవంగా వేంకటేశ్వర కల్యాణం

యాచారం: గోవింద నామస్మరణతో మండల పరిధిలోని తిరుమల దేవుడిగుట్ట మార్మోగింది. మండల కేంద్రంలోని వంద అడుగుల ఎత్తైన గుట్టపై స్వయంభుగా వెలిసిన వేంకటేశ్వర స్వామి, పద్మావతి, అలివేలు మంగ కల్యాణోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. హరిబాబు, రాజేశ్ బృందం పూజారుల బృందం ఆధ్వర్యంలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కల్యాణ ఉత్సవాలు కొనసాగాయి. ఈ ఉత్సవాలకు జిల్లా వాసులతో పాటు నల్గొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్ తదితర జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుతో ఆంజనేయ స్వామి ఆలయానికి తీసుకెళ్లారు. ఉత్సవాలకు ఎంపీపీ కొప్పు సుకన్య, సర్పంచ్ మదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

స్వామి వారికి ప్రత్యేక పూజలు

మండల కేంద్రంలో వంద అడుగుల గుట్టపై స్వయంభుగా వెలిసిన వేంకటేశ్వర స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులతో గుట్ట రద్దీగా మారింది. రూ.2కోట్లతో ఆలయ పునఃనిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్ గౌడ్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు గణేశ్, గ్రామస్తులు రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్నాటి భూపతిరెడ్డి, రెడ్డి వెంకట్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, యాదయ్య, ఐవీఎస్‌రెడ్డి పాల్గొన్నారు.

కన్నుల పండువగా కల్యాణోత్సవం

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌లో కోనేటి గట్టున వెలిసిన గోవిందరాజుల ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవం సందర్భంగా ఉదయం నుంచే ప్రత్యేక పూజలు జరిపారు. సర్పంచ్ సంగీత, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవం సందర్భంగా స్వామి వారి భజనగీతాలు ఆలపించారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ ఉత్సవాలకు హైదరాబాద్, షాద్‌నగర్, శంషాబాద్, సంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. శ్రీనివాస్ యాదవ్ సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలల్లో ఎంపీటీసీ సభ్యుడు అంబాజీ, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ముజీబర్ రహ్మాన్, బీఆర్‌ఎస్

మార్మోగిన గోవింద నామస్మరణ

నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్.శ్రీనివాసుయాదవ్, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, అర్చన, శేఖర్‌రెడ్డి, రాణి, ఆలయ నిర్వాహకులు అయ్యపురెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాసమూర్తి, యాదయ్య, నరేందర్‌గౌడ్, రాజు, నర్సింహ, బాల్‌రాజ్, లింగం, రవి, శ్రీశైలం, కృష్ణ, బుచ్చయ్య, శంకరయ్య, సత్యం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కప్పపహాడ్ గ్రామంలో..

ఇబ్రహీంపట్నం రూరల్: మండల పరిధిలోని కప్పపహాడ్ గ్రామంలో శనివారం వేంకటేశ్వర కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీమాన్ తిరుమల వింజమూరు రామానుజచార్యులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భరత్ రెడ్డి, సర్పంచ్ సామల హంసమ్మ యాదిరెడ్డి, ఉప సర్పంచ్ మునీర్, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, నాయకులు నిట్టు జగదీశ్వర్, ఉడుతల సతీశ్‌గౌడ్, నిట్టు వీరయ్య, సామల శ్రీనివాస్‌రెడ్డి, ఉడుతల శంకరయ్య, యాదయ్య, భోజిరెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం రూరల్: కల్యాణోత్సవానికి హాజరైన భక్తజనం



యాచారం: ఉత్సవ విగ్రహాలు



తలకొండపల్లి: గోవిందరాజుల కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు



యాచారం: పూజలకు హాజరైన క్యామ మల్లేశ్ తదితరులు

మత్స్యకారులకు అండగా సర్కార్

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



మత్స్యకారులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆదిబట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్‌కు చెందిన మత్స్యకార సొసైటీ సభ్యులకు గుర్తింపు కార్డులు మంజూరయ్యాయి. ఈ కార్డులను శనివారం ఎమ్మెల్యే ఎల్మినేడులోని తన ఫాంహౌస్‌లో మత్స్యకారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు వృత్తిదారులను విస్మరించాయన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటూ సబ్సిడీపై వాహనాలు, వలలు, మినీ వాహనాలు, ఉచిత చేప పిల్లల పంపిణీ తదితర కార్యక్రమాలను చేపట్టిందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి మత్స్యకారులు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వనం శ్రీనివాస్, కోలా నాగేశ్, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాకి రాజ్‌గోపాల్, ఉపాధ్యక్షుడు ముక్కెర మణికంఠ, ప్రధాన కార్యదర్శి గోదాసు అశోక్, డైరెక్టర్లు విద్యాసాగర్, మహేందర్, రాఘవేందర్, సుమన్, మహేందర్, చక్రపాణి, కాకి రవీందర్, సదానంద్, సురేందర్, గోదాసు మధు, ఆకుల రాజు, అనిల్, పృథ్వీ, గణేశ్ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌లో చేరండి



తలకొండపల్లిలో ఆయుష్మాన్ భారత్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఆచారి, తదితరులు

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

తలకొండపల్లి: ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన ఆయుష్మాన్ భారత్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ రేషన్ కార్డు ఉండి, 80 ఏళ్ల వరకు అందరూ అర్హులేనన్నారు. రూ.399 చెల్లించినటో రూ.10 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పాండుప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి నీలకంఠం పాండు, బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్, మహేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే పాదయాత్ర

బీఆర్‌ఎస్ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి



ప్రశాంత్‌కుమార్‌రెడ్డికి గొంగడి, గొర్రె పిల్లను బహూకరిస్తున్న సర్పంచ్ తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపునకు కారణమైన ప్రజల సమస్యలు తెసుకుని పరిష్కరించేందుకే ప్రగతి నివేదన యాత్ర చేపట్టానని బీఆర్‌ఎస్ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. యాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి ఆయన మండల పరిధిలోని కుత్బుల్లాపూర్‌లో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి రూ.15.08 కోట్లు కేటాయించామన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముద్దం స్వరూప వీరస్వామియాదవ్, బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి ముద్దం వెంకటేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గొంగడి, గొర్రె పిల్లను బహూకరించి సన్మానించారు.

యువత ఉన్నతంగా ఎదగాలి



సుంకిరెడ్డిని సత్కరిస్తున్న యువతీ, యువకులు

ఆమనగల్లు: యువతీ, యువకులు ప్రణాళికాబద్ధంగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చెప్పారు. పట్టుదలతో ముందుకుసాగితే సాధించలేనిదేమిలేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆమనగల్లులోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో రెండున్నర నెలలుగా నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ విభాగాలలో ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమంలో సుంకిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డిని శిక్షణ పొందిన యువతీ, యువకులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక ఉన్నత లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్‌ను స్థాపించినట్లు చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యాలుగా ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తుందని వివరించారు. వివిధ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్వరలో యువతీ, యువకులకు ఉచితం కంప్యూటర్ శిక్షణ ప్రారంభించనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారిలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు వరప్రసాద్ రెడ్డి, సురేశ్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

ఆమనగల్లు: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని ఆమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మణ్ కోరారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి వద్ద చదువుకునేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని, పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చదువుకునే వాతావరణం కల్పించాలని సూచించారు. సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులను పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తలకొండపల్లి: మండల కేంద్రానికి చెందిన కటికల లింగంకు సీఎంఆర్ఎఫ్ కింద ఎమ్మెల్యే జై పాల్‌యాదవ్ సహకారంతో రూ.60వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కును శనివారం మాజీ జడ్పీటీసీ నర్సింహ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పాండు, రాజు, కుమార్, యాదయ్య, గోవర్ధన్, శ్రీరాములు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.